


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




సంపుటి :9 సంచిక : 229 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 24-01-2023 మంగళవారం పేజీలు :4 వెల : రూ.3/-







## పాస్‌పోర్టు పోయినది

గుడ్లవల్లేటి పవన్‌కుమార్ S/0 వెంకటరత్నం డో.నెం:8/11-ఎ, గొడుగుపేట, మచిలీపట్నం., కృష్ణాజిల్లా. ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యుడను. నా పేర T5212388 పాస్‌పోర్టు ఉన్నది. ది.15.1.2023న మా ఇంటి నుంచి జవ్వారుపేటలోని మా బంధువుల ఇంటికి వెళ్తుండగా నా పాస్‌పోర్టు పోయినది. ఈ పాస్‌పోర్టు ఎవ్వరికైనా దొరికిన ఎడల నాకు అందజేయగలరు. తగు పారితోషికం ఇవ్వగలను.దొరికిన వారు ఈ కింది చిరునామాకు తెలియజేయగలరు.

సంప్రదించండి

గుడ్లవల్లేటి పవన్‌కుమార్,వెంకటరత్నం, డోనెం:8/11-ఎ, గొడుగుపేట, మచిలీపట్నం. సెల్:7981149511

# రాష్ట్రంలో ఉన్న రోడ్లను పూర్తిగా బాగు చేయాలి : సీఎం జగన్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల పరిస్థితిపై దురుద్దేశంతోనే కొన్ని మీడియా సంస్థలు నెగెటివ్‌గా ప్రచారం చేస్తున్నాయని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన రోడ్లు, భవనాల శాఖపై పంచాయితీరాజ్, పురపాలక, గిరిజన సంక్షేమశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల వద్ద ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో ఉన్న రోడ్లను పూర్తిగా బాగు చేయండి. కొత్తగా వేస్తున్న రోడ్లను నాణ్యతతో వేయండి. మరలా రెండేళ్లకే రిపేర్లకు వచ్చే అవకాశం కనిపించకూడదు. కనీసం ఏడేళ్లైనా అవి పాడవ్వకుండా ఉండేలా చూసుకోండి. తద్వారా నిర్వహణ కూడా సజావుగా, నాణ్యతతో సాగుతుందని అధికారులను ఆదేశించారాయన. ఇందుకోసం నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని.. అందులో ప్రధానమైన రోడ్లన్నింటినీ పూర్తిచేయాలని సూచించారాయన.

**నేల స్వభావంతోనే సమస్య..**

ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నేల స్వభావం రీత్యా రోడ్లు త్వరగా పాడైపోతున్నాయని, భారీ వాహనాలు తిరిగే సరికి కుంగిపోతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు నివేదించారు. అయితే.. ఇలాంటి చోట్ల ఫుల్ డెప్త్ రిక్లమేషన్ (ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని వాడితే ప్రయోజనం ఉంటుందని అధికారులు ప్రతిపాదించగా.. అందుకు సీఎం వైఎస్ జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఖర్చు ఎక్కువైనా నాణ్యత బాగుంటుందన్న సీఎం జగన్.. మొదటి దశలో వేయి కిలోమీటర్ల మేర ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో చేపట్టాలని ఆదేశించారు. వచ్చే జూన్, జులైకల్లా ఈ పద్ధతిలో నిర్దేశించుకున్న మేరకు రోడ్లు వేయాలని, అలాగే అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను కూడా పూర్తిచేయాలని సీఎం జగన్ అధికారులకు తెలిపారు. కడప, బెంగళూరు రైల్వేను లైనుపై దృష్టిపెట్టాలని, విశాఖ నుంచి భోగాపురానికి వెళ్లే రోడ్డు నిర్మాణంపైనా దృష్టిపెట్టాలని అధికారులకు తెలిపారాయన.

**బాగు చేస్తున్నా.. విషప్రచారమే!**

అధికారులతో సీఎం జగన్.. రోడ్లు బాగు చేసిన తర్వాత నాడు– నేడు ద్వారా ఆ వివరాలను ప్రజల ముందు ఉంచాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. "ఇంత ఖర్చుచేసి రోడ్లు బాగుచేస్తున్నా నెగెటివ్ ప్రచారం తప్పట్లేదు. దురుద్దేశంతో కొన్ని మీడియా సంస్థలు నెగెటివ్ ప్రచారం చేస్తున్నాయి. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా.. కంటగింపుతో విష ప్రచారం చేస్తున్నాయి. వాళ్ల కడుపుమంటకు మందులేదు. అందుకే మనం చేస్తున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచాలి. అన్ని ప్రభుత్వ శాఖలో నాడు–నేడు శీర్షిక కింద మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచాలి. ఆయా ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లలో కూడా ఈ వివరాలు ఉంచాలి అని అధికారులకు సీఎం జగన్



సూచించారు.

**ఏపీసీఎం ఎంఎస్ యాప్ ప్రారంభం**

పట్టణాలు, నగరాల్లో ఎప్పటికప్పుడు రోడ్ల రిపేర్లను చేసేందుకు ఉద్దేశించిన ఏపీసీఎం ఎంఎస్ యాప్‌ను ఈ సమీక్షా సమావేశంలోనే సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పౌరులు ఎవరైనా ఈ యాప్ ద్వారా రోడ్ల గురించి ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. అలాగే.. ఫొటోలను సైతం అప్‌లోడ్ చేసే అవకాశం ఉంది ఈ యాప్‌లో. జియో కోఆర్డినేట్స్‌తో పాటుగా ఫిర్యాదు నమోదుతో పాటు దీనిపై కమాండ్ కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేసింది ప్రభుత్వం. అలాగే.. ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని వెంటనే చర్యలు చేపడతారు అధికారులు.

**రిపేర్ మాత్రమే కాదు..**

నాణ్యత మీద ప్రత్యేక దృష్టి పెట్టినప్పుడు ఏ సమస్యలు రావని సీఎం జగన్.. అధికారులతో అన్నారు. పట్టణాలు, నగరాలు ఎక్కడైనా సరే రోడ్ల మరమ్మతులు నాణ్యమైన ప్రమాణాలతో జరగాలని పేర్కొన్నారాయన. ఫలానా చోట రోడ్డు రిపేరు చేయాలని ఏపీసీఎం ఎంఎస్ ద్వారా ఫిర్యాదు అందితే.. 60 రోజుల్లో దాన్ని బాగు చేయాలి. ఈ లక్ష్యాన్ని తప్పనిసరిగా పాటించాలి. అంతేకాదు.. యాప్ పనితీరు, అందులో వస్తున్న ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతరం సమీక్ష, పర్యవేక్షణ ఉండాలి. రోడ్ల మరమ్మతులపై అధికారులంతా ప్రత్యేక దృష్టిపెట్టాలి. కేవలం రిపేర్ మాత్రమే కాదు.. నాణ్యత మీదా ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్ల రిపేర్‌లో దీర్ఘకాలం నిలిచేలా టెక్నాలజీ సాయం తీసుకోండి. ఇకపైన కూడా రోడ్ల నిర్వహణలో గణనీయమైన మార్పులు రావాలని సీఎం జగన్ అధికారుల వద్ద ఆకాంక్షించారు.

# గవర్నర్‌ను ఎందుకు కలిశారు?

## - ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి నోటీసులు

**అమరావతి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) ఇటీవల గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలవడంపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ కోరింది. ఈ మేరకు ఆ సంఘానికి నోటీసులు జారీ చేసింది. మీడియా, పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా నోటీసులు ఇస్తున్నట్లు పేర్కొంది. వేతనాలు, ఆర్థిక అంశాలపై ప్రభుత్వాన్ని సంప్రదించే ప్రత్యామ్నాయ మార్గాలు ఉండగా.. ఎందుకు కలిశారని ఆ సంఘాన్ని ప్రభుత్వం ప్రశ్నిం చింది. గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేయడం రోసా నిబంధన లకు విరుద్ధమని.. సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో వారంలోపు చెప్పాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యో గులకు సమయానికి జీతభత్యాలు అందేలా చట్టం చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షు డు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నేతలు ఇటీవల గవర్నర్‌ను కలిశారు.

# ఏపీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ బదిలీ.. ప్రభుత్వం ఉత్తర్వులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ సీఐడీ అదనపు డీజీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్. సంజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సీఐడీ చీఫ్‌గా ఉన్న పి.వి.సునీల్‌కుమార్‌ని ప్రభుత్వం బదిలీ చేసింది. సునీల్‌కుమార్‌ని సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. సీఐడీ అదనపు డీజీగా నియమితులైన ఎన్. సంజయ్ ప్రస్తుతం విపత్తు నిర్వహణ డీజీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్గత బదిలీల్లో భాగంగానే ఈ బదిలీ చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

# తితిదే ఆదాయం ప్రభుత్వానికి వెళ్లే ప్రసక్తే లేదు: ఈవో ధర్మారెడ్డి

**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తి చేయడంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు నిధులతో 2,068 ఆలయాల నిర్మాణం చేపట్టినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాలతోపాటు తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలలో ఈ ఆలయాల నిర్మాణం జరుగుతోందని.. ఈ పనులు వివిధ దశల్లో ఉన్నా యన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు (శ్రీవాణి)ను 2019లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రూ.లక్ష లోపు విరాళం అందించే దాతలకు కూడా ప్రయోజనాలు వర్తింపచేయాలనే ఉద్దేశంతో శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం అందించే దాతలకు ఒక బ్రేక్ దర్శన టికెట్ జారీ చేస్తున్నామని వివరించారు.

**ఇప్పటివరకు రూ.650 కోట్లు విరాళాలు..**

శ్రీవాణి ట్రస్టు నిధులతో పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణం, ఆలయాల ధూపదీప నైవేద్యాలకు ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్టుకు ఇప్పటివరకు దాతల నుంచి రూ.650 కోట్ల విరాళాలు సమకూరాయని చెప్పారు. సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో 2019వ సంవత్సరానికి ముందు 502 ఆలయాలు నిర్మించినట్టు వెల్లడించారు. అనంతరం ఈ ఫౌండేషన్ సహకారంతో 320 ఆలయాల నిర్మాణానికి రూ.32 కోట్ల శ్రీవాణి నిధులు మంజూరు చేశామని.. వీటిలో 110 ఆలయాలు ఒక నెలలో, 210 ఆలయాలు ఆరు నెలల్లో పూర్తవుతాయన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ సౌజన్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో 932 ఆలయాల నిర్మాణానికి సుమారు రూ.100 కోట్లు కేటాయించామని, దశలవారీగా ఇప్పటివరకు రూ.25 కోట్లు మంజూరు చేశామని వివరించారు.

అదేవిధంగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 150 పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇందుకోసం రూ.130 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.71 కోట్లు విడుదల చేశామన్నారు. ఈ విధంగా 1402 ఆలయాల నిర్మాణం ఆరు నెలల్లో పూర్తవుతుందన్నారు. మరో 667 ఆలయాల నిర్మాణానికి వినతులు పరిశీలనలో ఉన్నాయని.. త్వరలోనే వీటిని ఖరారు చేసి నిర్మాణాలు ప్రారంభిస్తామన్నారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలా ఆలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో రూ.5 వేలు జమ చేస్తామని, ఇందుకోసం రూ.12.50 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకు ప్రతినెలా రూ.2 వేలు ఆలయ కమిటీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్టు వివరించారు. ఆలయాల నిర్మాణం జరుగుతున్నప్పుడు, పూర్తయిన తర్వాత ఆలయ నిర్వహణను తితిదే బృందం తరచూ తనిఖీ చేస్తుందని ఈవో వివరించారు.

**అదంతా దుష్ప్రచారం.. భక్తులు ఎవరూ నమ్మొద్దు**

శ్రీవాణి ట్రస్టుకు సంబంధించి 50 శాతం నిధులను తితిదే జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారని, ఆదాయం కోసమే శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. శ్రీవాణి ట్రస్టుకు ప్రత్యేకంగా బ్యాంకు అకౌంటు ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయని వివరించారు. తితిదే నుంచి సొమ్ము ప్రభుత్వానికి అందే ప్రసక్తే లేదన్నారు. మరింత ఎక్కువమంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు ఇచ్చే బ్రేక్ దర్శన టికెట్ల సంఖ్యను 1000కి తగ్గించామన్నారు. ఇందులో 750 టికెట్లు ఆన్‌లైన్‌లో, 250 టికెట్లు ఆఫ్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేస్తున్నట్టు చెప్పారు.



# అక్షరాల ఉత్సవం

మనుషులతో కూడిక మనిషికి ఎప్పుడూ ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇల్లు విడిచి బయటకు కదిలే సందర్భాలు తిరిగి ఉత్సాహంగా ఇల్లు చేరడానికి, చేయవలసిన పనిలో పునర్‌లగ్నం కావడానికి దోహదం చేస్తాయి. కదలకుండా ఉండిపోయే మనిషిని కదల్చడానికి, తోటి మనిషిని కలవడానికి, లోకం తెలుసుకోవడానికి పెద్దలు పూర్వం ఆధ్యాత్మికత పేరుతోనైనా కూడికలు ఏర్పాటుచేశారు. జాతరలు, తిరునాళ్లు, తీర్థయాత్రలు, పుష్కరాలు, కుంభమేళాలు... ఇవన్నీ మనిషిని కదిల్చి తనలాంటి మనుషులను కలిసేలా చేస్తాయి. భారతీయులు ఈ నిష్ఠను పాటించడంలో ఎప్పుడూ ముందే ఉన్నారు. తెలుగువారు అందుకు సరిసమానం కాకుండా ఎలా ఉంటారు? మన జాతరలు కిటకిటలాడతాయి. మన పుణ్యక్షేత్రాలు కళకళలాడతాయి. అయితే సాంస్కృతిక, సాహిత్య, కళారంగాలకు సంబంధించి ఈ నిష్ఠ మనలో ఏ మేరకు ఉన్నదన్నది ప్రశ్న. సాహిత్యం కోసం కదలడం, సంస్కృతికై కూడటం.

సంవత్సరంలో ఒకసారి ప్రపంచంలోని గొప్ప గొప్ప తెలుగు కూచిపూడి కళాకారులందరూ విజయవాడ కూచిపూడి ఉత్సవంలో పాల్గొంటారు. ఆ ఉత్సవం చూడటానికి దేశ విదేశాల నుంచి అతిథులు వస్తారు. సంవత్సరంలో ఒకసారి ప్రపంచంలోని తెలుగు మేటి జానపద కళాకారులందరూ ఆదిలాబాద్‌లో జమ అవుతారు. వేదికలు అదరగొడతారు. చూడటానికి దేశం కదిలి వస్తుంది. సంవత్సరానికి ఒకసారి తెలుగు నాటకరంగ దిగ్గజాలందరూ నాటకాలతో తెనాలికి పొలోమంటారు. వారం రోజుల పాటు గొప్ప గొప్ప నాటకాలు ప్రదర్శిస్తారు. ఈ నాటక ఉత్సవం కోసం ప్రేక్షకులు కన్నులు కాయలు కాచేలా ఎదురు చూస్తారు. తిరుపతిలో వీనుల విందుగా శాస్త్రీయ సంగీత ఉత్సవాలు జరుగుతాయి. త్యాగయ్య, క్షేత్రయ్య, అన్నమయ్య మార్మోగుతారు. సీట్లు దొరక్క ప్రేక్షకులు అవస్థ పడతారు. వరంగల్‌లో అద్భుతమైన చిత్రకళా ఉత్సవం జరుగుతుంది. తెలుగు చిత్రకారులందరూ తరలివస్తారు. రంగులు, బ్రష్షులు పట్టుకుని చిన్నారులు చూడ పరిగెడతారు. ప్రతి ఏటా హైదరాబాద్‌లో జరిగే అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రపంచంలోని ఉత్తమ సినిమా నిపుణులకు ఆహ్వానం పలుకుతుంది. స్పీల్‌బర్గ్, కామెరూన్ వంటి వారు సినిమాల గురించి మాట్లాడతారు. కొత్త తరానికి ఉత్సాహాన్ని ఇస్తారు. ఇలా జరుగుతున్నదా? ఇలా ఎందుకు జరగడం లేదు?

స్వర్ణకాలం అంటే కొత్త అపార్ట్‌మెంట్‌లో చదరపు అడుగు ఆరున్నర వేలు పలకడం కాదు. కొత్త కార్లు రోడ్ల మీద కిటకిటలాడటం కాదు. ప్రజలు తమ సాంస్కృతిక అభిరుచిని సజీవంగా ఉంచుకునే కాలం. కవులు, కళాకారులు, గాయకులు, రచయితలు, నటీనటులు, వాద్యకారులు, చిత్రకారులు, హస్తకళా మాంత్రికులు తమ సృజనను ఉన్నతీకరించుకుంటూ సమాజంతో అనుసంధానం చేస్తూ పరస్పర సంలీనతతో పురోగమించే కాలం స్వర్ణకాలం. కళలకు ఆదరణ లభించిన అట్టి కాలమే చరిత్రలో నమోదయ్యింది. అలాంటి కాలం కొరకు ఏం చేయాలి? 16 ఏళ్ల క్రితం జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ ప్రారంభించినప్పుడు వేదికకు ఒక మూల నిలుచుని యాభై మందైనా వస్తారా అని బితుకుబితుకుమన్నా. ఇవాళ చూడండి వేలాదిగా పోటెత్తుతున్నారు అని ఆ ఫెస్టివల్ నిర్వాహకుడు సంజొయ్ కె.రాయ్ అన్నాడు. అతడు ప్రయత్నం మొదలెట్టాడు. తర్వాత ప్రజలు తోడు నిలిచారు. కనుకనే జైపూర్‌లో ఏటా జనవరిలో జరిగే జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్‌కు వందల మంది రచయితలు, వేలాదిగా పాఠకులు తరలి వస్తారు. ఆ సంవత్సరంలో ఇంగ్లిష్‌లో కొత్త పుస్తకాలు రాసిన, అనువాదమైన రచయితలు మాట్లాడతారు. అంతర్జాతీయ అవార్డు రచయితలు అందరిలో ఒకరై కనిపిస్తారు. ఆలోచనల మార్పిడి జరుగుతుంది. రచయితలు ఇదంతా మన సమూహం అని ఊపిరి నింపుకొంటారు. విద్యార్థులు హాజరై ప్రశ్నలు సంధిస్తారు. సృజన ఒక తరం నుంచి మరో తరాన్ని తాకుతుంది.

సాహిత్యాన్ని సెలబ్రేట్ చేసుకోవడం అంటే సంస్కృతినీ, భాషనూ సెలబ్రేట్ చేసుకోవడం. జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ స్ఫూర్తితో ఇవాళ దేశంలో ఎన్నో లిటరేచర్ ఫెస్టివల్స్ జరుగుతున్నాయి. పర్వత ప్రాంతాల వారు డెహరాడూన్‌లో, పంజాబ్ వారు కసౌలీలో, కేరళ వారు కోళిక్కోడ్‌లో, బెంగాలీలు కోల్‌కతాలో, కన్నడిగులు బెంగళూరులో, తమిళులు చెన్నైలో.. ప్రతి ఏటా లిటరేచర్ ఫెస్టివల్స్ జరుపుకొంటున్నారు. ఇతర ప్రాంతాల రచయితలను ఆహ్వానిస్తున్నారు. ప్రజలు వీటికి హాజరై సృజనకారులకు ప్రోత్సాహం అందిస్తున్నారు. తమ జాతి మక్కువను నిరూపించుకుంటున్నారు.

మరి తెలుగులో? ప్రస్తుతం రెండు రాష్ట్రాలకు కలిపి హైదరాబాద్‌లో మొక్కుబడిగా సాగే 'హైదరాబాద్ లిటరేచర్ ఫెస్టివల్' తప్ప ఘనమైన తెలుగు లిటరేచర్ ఫెస్టివల్స్ మనకు లేవు. కన్నడ రచయితలు ఎక్కడ ఉన్నా ఏటా జాతీయ కన్నడ రచయితల ఉత్సవం పేరుతో ఏదో ఒక ఊరిలో కలుస్తారు. తెలుగు రచయితలు పక్క జిల్లా రచయితలతో కలిసే సందర్భాలు ఏర్పడవు. సాంస్కృతిక మందకొడితనం ఎందుకు మనలో మెండుగా ఉంటుందో తెలియదు. తెలుగు మహాసభలు జరగవు. భాషా ఉత్సవాలు జరగవు. మహా రచయితల శత జయంతులకు కూడా చీమ చిటుక్కుమనదు.

పరిషత్ పోటీలు కొనఊపిరితో ఉంటాయి. మరో భాషలో రాసే రచయితను జీవిత కాలంలో ఒక్కసారైనా కలవకుండానే మన రచయితలు బావి బతుకులకు పరిమితమైపోతారు. ఇలా ఉంటే తెలుగు సాహిత్యస్థాయి మెరుగయ్యి ఎల్లలు దాటడం కల్ల. పెళ్లిళ్లు ఘనంగా చేయడమూ, భారీ కల్యాణ మంటపాలు కట్టడమూ జరుగుతున్న ఈ కాలంలో పన్నెండు కోట్ల మంది తెలుగువారు తమ తెలుగు సాహిత్యాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి సంవత్సరానికి ఒకసారి ఒక ఉత్సవం జరుపుకోలేకపోవడమే అమోఘమైన దారుణం. అత్యద్భుత విషాదం.

# ఎమ్మెల్సీ స్థానాలలో తమ కులాలకు ప్రాధాన్యతనివ్వాలి : అన్నవరపు నాగ మల్లేశ్వరరావు

**(వి న్యూస్ విజయవాడ):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలలో తమ నాలుగు కులాలకు ప్రాధాన్యతనివ్వాలని బిసి కులాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగ మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం, గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో బిసి కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మర శాలివాహన, విశ్వబ్రాహ్మణ, రజక, నాయి బ్రాహ్మణ బిసి సామాజిక వర్గానికి చెందిన ఈ నాలుగు కులాలకు ఎమ్మెల్సీ స్థానాలలో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తపరిచారు. వైసీపీ ప్రభుత్వం అధికారం కోసం



2019 ఎన్నికల సమయంలో తామంతా కృషి చేశామన్నారు. బిసిలకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట సభలలో కూర్చోబెడతానని జగన్ హామీ ఇచ్చారన్నారు నాయి బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, రజక, కుమ్మరి, శాలి వాహన కులాల వారిని జగన్ పట్టించుకోలేదన్నారు బిసిలలో వీరు 12 శాతం ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి సర్కారు న్యాయం చేయటంలో విఫలం చెందుతుందన్నారు. మార్చి లో 18 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయని ఇప్పుడైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తానిచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ కులాల ఐక్యవేదిక చైర్మన్ పావులూరి హనుమంతరావు, నగర బిసి యువజన అధ్యక్షుడు, స్వర్ణకారులు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పెంటా సాయి కిరణ్ బిసి సంఘాల ఐక్య వేదిక నేతలు తదితరులు పాల్గొన్నారు.


# ఆగస్టులో మెడికల్ కాలేజీ, హాస్పటల్ ప్రారంభిస్తాం

## - మంత్రి విడుదల రజిని
## - పల్నాడుకు మణిహారం మెడికల్ కాలేజ్
## - ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



**(విన్యూస్ . పిడుగురాళ్ల ) :** పల్నాడు ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెడికల్ కాలేజ్ లో హాస్పటల్ ను వచ్చే ఆగస్టులో ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని తెలిపారు. సోమవారం పిడుగురాళ్ల వద్ద నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ వద్దకు మంత్రి విడతల రజిని వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ వెనకబడిన పల్నాడు అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని అన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 17 మెడికల్ కాలేజ్ లలో ఒకటి పల్నాడు ప్రాంతంలో పిడుగురాళ్ళకు కేటాయించారు. అలాగే హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ మొట్టమొదటి బడ్జెట్లోనే రూ.60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. అలాగే ఆయన మెడికల్ కాలేజ్ నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు . దీనిలో భాగంగా ప్రస్తుతం పల్నాడు ప్రాంతంలో వైద్య సేవలు అందించేందుకు హాస్పటల్ ను రాబోయే ఆగస్టు నెలలో ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. అలాగే గురజాల నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి విశేషమైన కృషి చేశారని, కాలేజీ మంజూరు కొరకు ఆయన పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి మెడికల్ కాలేజీ శాంక్షన్ చేయించుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పల్నాడు ప్రాంత అభివృద్ధి కి తోడ్పటు, కాసు మహేష్ రెడ్డి కృషి వలన నేడు ఈ కాలేజీ ఏర్పాటు అవుతుందన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా తాను కాలేజీ నిర్మాణం పూర్తి చేసేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో విద్యా, వైద్య పరంగా బాగా వెనుకబడి ఉందని, పల్నాడు ప్రాంతంపై గతంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ,మంత్రిగా వున్న కాసు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేటకు 8 ఇంజినీరింగ్ కాలేజీలను మంజూరు చేయించి ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దారన్నారు. అలాగే పల్నాడు ప్రాంతం వైద్య పరంగా ఏళ్ల తరబడి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటుందన్నారు. ముఖ్యంగా మాచర్ల, గురజాల నియోజకవర్గాలలో సుమారుగా 10 లక్షలు జనాభా ఉన్నప్పటికీ వైద్య పరంగా ప్రజల ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు తాను పలుమార్లు శాసనసభలో పలనాటి ప్రజల బాధలను సభ ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి గురజాల నియోజకవర్గం మెడికల్ కాలేజీ కోరడం జరిగిందని, దీనికి ఆయన వెంటనే స్పందించి పిడుగురాళ్ల కు మెడికల్ కాలేజీని మంజూరు చేయించారన్నారు. అలాగే మెడికల్ కాలేజీ నిర్మాణాలలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారని, కాలేజీ నిర్మాణానికి సంబంధించి కేంద్రంతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా మంజూరయ్యేలా కృషి చేశారన్నారు. అలాగే మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని చేపట్టిన మెగా సంస్థ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు ఇతోదికంగా కృషి చేస్తుందన్నారు. రాత్రింబవళ్లు నిర్మాణ సంస్థ ఉద్యోగులు, కూలీలు పనిచేయడం వల్ల నేడు కాలేజీ నిర్మాణం ఈ స్థాయికి చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అల్లు పిచ్చి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో వైయస్సార్సీపి పార్టీలో చేరిన 23 మంది కె జి పాడు గ్రామస్తులు



**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని రూరల్ గ్రామమైన పాత గణేశునిపాడు సర్పంచి శివ ఆధ్వర్యంలో పాత గణేశుని పాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. వారికి మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన సభ్యులు 1, మీసాల శీను 2, సత్యాల యశోబు 3, గొల్లపల్లి లాజరు 4, మారేపల్లి హనుమయ్య 5, బద్దిపూడి మహేష్ 6, గొల్లపల్లి సాగరు 7, మారేపల్లి హనుమయ్య 8, బద్దిపూడి చిన్న వెంకటేశ్వర్లు 9, బద్దిపూడి చిన్న యేసు 10, సద్ది పోగు శేఖర్ 11, నందిగామ ప్రసన్న 12, ముద్ద రామయ్య, బద్దిపూడి పెద్దోడు 13, బద్దిపూడి విజయ్ 14, యోషువా 15 , ఘని 16, జాషువా, కనక పూడి నాగరాజు 17, సప్పారపు పుల్లయ్య 18 , గుజ్జర్లపూడి యాకోబు 19, బద్దిపూడి ముసలయ్య 20, బద్దిపూడి పెద్ద వెంకటేశ్వర్లు 21, బద్దిపూడి దానియల్ 22, మీసాల వెంకట్రావు,23 తోడిచర్ల తిరుపతిరావు

# రాజకీయాలలో నీతి నిజాయితీల గొట్టిపాటి అభిమానుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలకు సన్నాహాలు



**(వి న్యూస్ నెల్లూరు) :** దాదాపు మూడున్నర దశాబ్దాల పాటు కావలి రాజకీయాలలో తులసీదళం పాత్ర పోషించిన రాజకీయ ఘనాపాటి గొట్టిపాటి. గ్రామ సర్పంచ్ పదవి నుంచి జిల్లా పరిషత్ ఇన్చార్జి ఛైర్మన్ పదవి వరకూ (పూర్తి అధికారాలతో) చేపట్టిన నాయకుడు ఆయన. జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాళెం గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన కొండపనాయుడు విద్యాధికుడు. 1960 దశకంలో రాజకీయ రంగప్రవేశం చేశారు. 1967లో గొట్టిపాటి సుబ్బానాయుడు ఎమ్.ఎల్.ఏ. గా పోటీ చేసినపుడు ఆయన గెలుపుకు కృషి చేశారు. 1972 ఎన్నికలలో కావలి నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్, ఇతర పార్టీల అభ్యర్థులను మట్టి కరిపించి శాసనసభకు ఎన్నికయ్యారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడంతో తిరిగి ఎన్నికలు జరిగేవరకు అంటే 1972 నుండి 1978 వరకు కావలి శాసన సభ్యులుగా దాదాపు 7 సంవత్సరాలు పనిచేశారు. సోమశిల ఉత్తర కాలువ సాధన కోసం జీవితాంతం పోరాడిన రైతు బాంధవుడు. 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన అన్న ఎన్.టి.ఆర్. పిలుపుతో ఆ పార్టీలో అప్పటి దేశం పార్టీ అభ్యర్థి పాతళ్ళపల్లి వెంగళరావును ఎమ్.ఎల్.ఏ.గా గెలిపించుటలో గొట్టిపాటి కృషి ఎంతో వుంది. 1985లో పార్టీ తనకు టిక్కెట్ ఇవ్వలేదు. అయినా పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. 1989లో మరోసారి పాతాళ్ళపల్లి వెంగళరావు పోటీ చేసినపుడు ఆయన గెలుపుకు విస్తృతంగా కృషి చేశారు. పాత కావలి నియోజకవర్గం కావలి, కావలి రూరల్, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలతో పాటు ఉదయగిరి నియోజక వర్గంలోని మండలాలలో కూడా ఆయనకు పట్టు వుంది. ఎల్.ఎమ్. బి. బ్యాంకు ఛైర్మన్ గా పనిచేసినపుడు అవిభక్త నెల్లూరుజిల్లా ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కురిచేడు వరకు గొట్టిపాటి రైతులకు రుణాలు మంజూరు చేయించి నేటికీ ఆ ప్రాంత ప్రజల స్మరణలో నిలిచివున్నారు. 1994లో తిరిగి టిక్కెట్కు ప్రయత్నించారు. పార్టీ వంటేరు వేణుగోపాలరెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో అభిమానుల ఒత్తిడితో ఇండిపెండెంట్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలలో అప్పటి అధికార కాంగ్రెస్ అభ్యర్థి కలిగి యానాదిరెడ్డి, దేశం అభ్యర్థి వంటేరులకు గట్టి పోటీ యిచ్చి పోటీని ముక్కోణపు పోటీగా మార్చి రాష్ట్రంలో అందరి దృష్టి కావలిపై కేంద్రీకృతమయ్యేలా చేశారు. కొండపనాయుడు ఇండిపెండెంట్గా బరిలో నిలిచి దాదాపు 18 వేల ఓట్లు సాధించడంతో తెలుగుదేశం అభ్యర్థి వంటేరు ఓడిపోయారు. జిల్లాలో కాంగ్రెస్ గెలిచిన ఏకైక సీటు కావలి. దీనిని బట్టి కావలి నియోజకవర్గంలో గొట్టిపాటికి వున్న పట్టు అవగతం చేసుకోవచ్చు. 1999లో తిరిగి వంటేరు వేణుగోపాలరెడ్డి దేశం అభ్యర్థిగా కరణం బలరామకృష్ణమూర్తి ఒంగోలు ఎమ్.పి. అభ్యర్థిగా బరిలో దించారు. నారా చంద్రబాబు నాయుడు సూచనలతో వారిరువురి గెలుపును తన స్వంత ప్రతిష్ఠగా తీసుకుని వారిని గెలిపించారు. 1999లో పార్టీ అధికారంలోకి వచ్చాక గొట్టిపాటికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేర్చబడలేదు. దీంతో పార్టీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలానికి ఆయన జనవరి 25వ తేది మరణించారు. సర్పంచ్గా, సింగిల్ విండో అధ్యక్షుడిగా, సమితి అధ్యక్షునిగా, శాసన సభ్యునిగా, జిల్లా పరిషత్ ఇంఛార్జ్ చైర్మన్ గా యిలా ఏ బాధ్యత చేపట్టినా ఆ పదవులకు వన్నె తెచ్చారు. నీతి నిజాయితీలకు ఆయన నిలువెత్తు దర్పణంగా ఆయనది కావలి ప్రజల మదిలో చెరగని సంతకం. ఆయన కాలంలో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నందించారు. 1978 తర్వాత ఎటువంటి అధికారిక పదవి లేకపోయినా తనువు చాలించే వరకు దాదాపు 23 సంవత్సరాలు తన వర్గాన్ని కాపాడుకుంటూ తనను నమ్ముకున్న వారికి ఏ పని కావాలన్నా క్షణాల మీద చేయించి పెట్టే సమర్థత ఆయనకే సొంత ఆయన మరణించి దాదాపు 22 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ ఆయన వర్గం బలంగా వుంది. కావలి రాజకీయాలలో గొట్టిపాటి ఎటువైపు మొగ్గితే వారిదే విజయం. ఆయనది తులసీదళం పాత్ర. ఈ రాజకీయ ఘనాపాటి ఎప్పటికీ చిరంజీవే. జనవరి 25వ తేదీ ఆయన వర్ధంతిని ప్రతి యేటా వలె ఈ యేడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఆయన అభిమానులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# 2024 ఎన్నికల్లో పోటీ చేసి కొడాలి నానిని ఖచ్చితంగా ఓడిస్తా

## - ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నా
## - తెలుగుదేశం పార్టీ కేడర్ అంతా నాతోనే ఉంది
## - నాలుగేళ్ళుగా బూత్ స్థాయి నుండి బలోపేతం చేశా
## - కొడాలి నానిని ఓడించకపోతే భవిష్యత్తు ఉండదు
## - డబ్బు మదంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడు
## - ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా గెలవబోతున్నా
## - మీడియా ఇంటర్వ్యూలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి



**(వి న్యూస్ గుడివాడ) :** 2024 ఎన్నికల్లో కృష్ణాజిల్లా గుడివాడ అసెంబ్లీ నుండి పోటీ చేసి కొడాలి నానిని ఖచ్చితంగా ఓడిస్తానని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు చెప్పారు. ఒక మీడియా ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రావి మాట్లాడారు. 2004 నుండి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా కొడాలి నానికి ప్రజలు అవకాశం ఇచ్చారన్నారు. రాజకీయాలను తన స్వార్థానికి వాడుకుని నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి విషయంలో గుడివాడ నియోజకవర్గం 25 ఏళ్ళ వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. కొడాలి నాని ఎంతో చేస్తాడని ప్రజలు ఊహించుకున్నారన్నారు. మూడేళ్ళు మంత్రిగా పనిచేసినప్పటికీ ఏ కుటుంబానికీ న్యాయం జరగలేదన్నారు. ప్రజాధనాన్ని దోచుకోవడం, అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించడం, ఇసుక, మట్టి అమ్ముకోవడం జరిగాయన్నారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గుడివాడలో కొత్తగా జరిగిందేమీ లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గుడివాడ మున్సిపాలిటీలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రారంభోత్సవం, శంఖుస్థాపనలు వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉండేవన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంపదను సృష్టించానని తెలిపారు. గుడివాడలో ఇప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలను తీసుకువచ్చారన్నారు. ఎన్టీఆర్, కఠారి సత్యం, రావి శోభనాద్రి చౌదరి వంటి వారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, వారికి ఫ్యాక్షన్ రాజకీయాలు తెలియవన్నారు. కొడాలి నాని హయాంలో వ్యవస్థలు కుప్పకూలాయని, ఇదంతా ప్రజలకు అర్థమైపోయిందన్నారు. ఆయన వెంట తిరిగిన వారు కూడా విసుగెత్తి తనకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గుడివాడ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇస్తే కొడాలి నాని చేసిన దుర్మార్గాలను ఎండగడతానన్నారు. తప్పు చేసిన అధికారులు, రాజకీయ నాయకులను కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. కొడాలి నాని చెప్పేవన్నీ సొల్లు కబుర్లని, అతను మాట్లాడే భాష ఏ విధంగా ఉంటుందో అందరికీ తెలుసని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ అంతా తనతోనే ఉందన్నారు. 2014 ఎన్నికలకు ముందు కొడాలి నాని టీడీపీని వదిలిపెట్టి వైసీపీలో చేరారని, ఆ సమయంలో కొద్దిమంది మాత్రమే ఆయనతో వెళ్ళారన్నారు. గత నాలుగేళ్ళుగా తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసుకుంటూ వచ్చానని చెప్పారు. చంద్రబాబు హయాంలో గుడివాడలోని పేదల కోసం 8,912 టిడ్కో ఇళ్ళకు శంకుస్థాపనలు చేసి 95శాతం పూర్తిచేయడం జరిగిందన్నారు. మిగతా 5 శాతం పనులను నాలుగేళ్ళలో పూర్తిచేయలేకపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తుందనే విశ్వాసంతో ఉన్నానని తెలిపారు. వైసీపీ పాలనలో యువతకు ఎంత అన్యాయం జరిగిందో ఇప్పుడు అర్థమైందన్నారు. వేల కుటుంబాలు ఊళ్ళు వదిలి వలసలకు వెళ్ళిపోవాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. కొడాలి నానిని ఓడించకపోతే గుడివాడకు భవిష్యత్తు ఉండదన్నారు. డబ్బు, అధికార మదంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. గుడివాడ నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలవబోతున్నానని మాజీ ఎమ్మెల్యే రావి చెప్పారు.


# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**(వి న్యూస్ మచిలీపట్నం) :**రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బాలాజీ విద్యాలయంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్ సోనీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలి"? అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొమరగిరి చంద్రశేఖర్, పోలీసు శాఖ వారు పాల్గొన్నారు. సోనీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, అతి వేగంగా వాహనాలు నడపరాదు అని అన్నారు, అంతేకాక మైనర్ విద్యార్థులు వాహనాలు నడపరాదు అని అన్నారు, నడిపితే ఏ విధంగా శిక్షింపబడతారో, నూతన చట్టాలు తదితర విషయాల గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సిబ్బంది జీతాలు ఎగవేత

## - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన స్థానిక వి. ఆర్.. ప్రైవేట్ జూనియర్ కళాశాల ఆగడాలు




**(వి న్యూస్, ముదినేపల్లి) :** స్థానిక మండల కేంద్ర పరిధిలోని నిర్వహించబడుతున్న, వి. ఆర్ ప్రైవేటు కళాశాల యాజమాన్యం, వేతన జీవుల కష్టంపై కన్నేసి, వారి కష్టానికి ఇవ్వాల్సిన ప్రతిఫలాన్ని వారికి అందకుండా, ఎగ్గొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... స్థానిక మండల కేంద్రంలో నిర్వహించబడుతున్న, వి. ఆర్.. జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి జీతాలు ఎగవేసినట్లు పలువురు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల నందు సంస్కృతం మరియు భౌతిక శాస్త్రం బోధించేందుకు ఇద్దరు అధ్యాపకులు ముందుగా యాజమాన్యంతో, ఒకటో తారీకు జీతం ఇచ్చే విధంగా మాట్లాడుకుని , కళాశాలలో విద్యార్థులకు బోధించేందుకు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో విధుల్లోకి చేరిన ఒకటో నెల తర్వాత వేతనం కోసం అడగగా , రేపు మాపు అంటూ కాలం గడుపుతూ, సుమారు రెండు నుంచి మూడు నెలలు విధులు నిర్వహించారు. ఈ క్రమంలో కైకలూరు నుండి ముదినేపల్లి రావడానికి అయ్యే ఖర్చును సొంతంగా వారు పెట్టుకుని వచ్చేవారమని, వారు వాపోయారు. ఈ క్రమంలో వారి కుటుంబ పోషణ భారంగా మారడంతో, మూడవ నెల చివర కళాశాల విధులకు హాజరు కాలేదని, కళాశాల నందు వారు నిర్వహించిన విధులకు గాను, రావలసిన జీతభత్యాలను నేటి వరకు కూడా యాజమాన్యం పూర్తి వేతనం అందించలేదని వారిలో సంస్కృత అధ్యాపకుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ మధ్యనే భౌతిక శాస్త్ర అధ్యాపకుడిని యాజమాన్యం పిలిచి, మా కళాశాల నందు భౌతిక శాస్త్రం బోధించేందుకు అధ్యాపకులు లేరు, కావున గతంలో మీకు రావలసినటువంటి బకాయిలను మేము చెల్లిస్తాము. మీరు మా కళాశాల నందు మరలా బోధించుటకు రావాలని పిలిచినట్లు భౌతిక శాస్త్ర అధ్యాపకుడు తెలియజేశాడు. ఈ విషయం తెలుసుకున్న సంస్కృత అధ్యాపకుడు, అవసరాన్ని బట్టి భౌతిక శాస్త్ర అధ్యాపకునకు గత బకాయిలు చెల్లించి మరలా కళాశాల బోధన విధులకు తీసుకున్నారని, నాతో అవసరం లేదు కాబట్టే నన్ను పిలవలేదని గత బకాయిలను కూడా ఇవ్వడం లేదని, వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సంస్కృత అధ్యాపకుడు, స్థానిక 'వి న్యూస్' ప్రతినిధికి తన గోడు వెళ్ళబోసుకోవడంతో, దీనిపై స్పందించిన 'వి న్యూస్' ప్రతినిధి యాజమాన్యం వారిని చరవాణిలో సంప్రదించగా, వి ఆర్ కళాశాల యాజమాన్య అధిపతి జొన్నలగడ్డ రమణ పొంతన లేని సమాధానం తో వివరణ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, ఈ వి ఆర్ కళాశాల నందు, భౌతిక శాస్త్ర అధ్యాపకుడు విధులకు హాజరు కావడం మానేసిన తర్వాత, భౌతిక శాస్త్ర బోధనకు అధ్యాపకుడు లేకపోవడంతో, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు సమాచారం.. ఇది ఇలా ఉంటే, యాజమాన్య అధిపతి జొన్నలగడ్డ రమణ కళాశాల నందు అందుబాటులో ఉండరని, ఒకవేళ చరవాణిలో సంప్రదించవచ్చు అనుకుంటే అది మన గ్రహ పాటే..నని ఎందుకంటే ఆయన చరవాణిలో ఎవరికీ అందుబాటులో ఉండరని, ఆ కళాశాలలో ఉన్నటువంటి బోధ నేతర సిబ్బంది ద్వారా, కళాశాల కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఆయన విదేశాలకు వెళ్తున్నారనేది ఒక నానుడి.. ఈ విధంగా రెక్కాడితే గాని డొక్కాడని వేతన జీవుల కష్టాన్ని దోచుకునే, ఈ విధమైన ధోరణి కలిగిన యాజమాన్యంపై అధికారులు దృష్టి సారించి వేతన జీవుల గుండె బరువు భారాన్ని తగ్గించి, వారికి రావలసిన జీతభత్యాలను వారికి ఇప్పించాలని కోరుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.......

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి 9848667347

శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును.
సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

ఆర్గానిక్ తేనె
సెల్:7981850205
ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

అద్దెకు ఇవ్వబడును
జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥లగు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు.
సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

స్థలం అమ్మబడును.
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి:
సంప్రదించండి: 7997883575 9347576464

# నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సుల్తాన్ నగర్ గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు జరిపి కేక్ కట్ చేయడం జరిగింది అలాగే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది నారాయణపురంలో పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు గోపు సత్యనారాయణ , మండల ప్రెసిడెంట్ కుంచె నాని , తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకన్న , టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ భాష , మొటమర్రి బాబా ప్రసాద్ , తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్ , లంకెశెట్టి నీరజ , పద్మజ , అనిత , చిట్టి బొమ్మ వన రాజు , వేముల శివాజీ, అమ్మి రెడ్డి శివ , రాయన శివ , చిమట రాంబాబు , ఈడే దాసు , బోలం బాలకృష్ణ , పాల్గొనడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బందరు ఆది వెలమ శ్రేయోభివృద్ధిని సంఘం కార్యవర్గ ఎన్నిక



**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం బలరాముని పేట.. బందరు బలరాముని పేట లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో అది వెలమ శ్రేయోభి వర్ధని సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించినారు. సంఘం అధ్యక్షులుగా పిళ్ళారిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షులు గా అంకాల వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ గా మాది రెడ్డి రమేష్ కుమార్, సెక్రెటరీ గా మరకాని వాసు. కోశాధికారి గా పిళ్ళారిశెట్టి సత్యనారాయణ, అడ్వైజరీ జాయింట్ సెక్రటరీ గా మాది రెడ్డి వీరబాబు, జాయింట్ సెక్రటరీగా కోకా మహేష్, పరిమి పాండురంగ అప్పలస్వామి. ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మాది రెడ్డి ఈశ్వర్, సత్యనారాయణ , 8 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన ఒక కార్యక్రమంలో నూతన కార్యవర్గం 2023 సంవత్సరానికి నూతన క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క మెంబర్ కృతజ్ఞతలు తెలిపారు.

# యాదవ ముద్దుబిడ్డ కేపీ రెడ్డయ్యకు ఘన నివాళి



**(వి న్యూస్, కైకలూరు) :** స్థానిక మండల కేంద్ర పరిధిలోని, శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘ కార్యాలయం నందు, యాదవ ముద్దుబిడ్డ.. మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కేపీ రెడ్డయ్య ఇటీవల మరణించిన సందర్భంగా, స్థానిక యాదవ సంఘం పెద్దలు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదవ పెద్దలు మాట్లాడుతూ, యాదవ ముద్దుబిడ్డ కేపీ రెడ్డయ్య యాదవ్, ఉయ్యూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా, అఖిల భారత యాదవ నాయకులుగా అనేక సేవలు అందించారని, యాదవ జాతి అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారాన్ని అందిస్తూ, జాతి ఔన్నత్యానికి పాటుపడిన వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. నిస్వార్థమైన రాజకీయ నాయకుడిగా పేరుపొందిన ఆయన సేవలు మరువలేనని కొనియాడారు. ఆయనే కాకుండా, ఆయన కుమారుడుకెపి పార్థసారధి కి సైతం నిస్వార్థమైన రాజకీయాలను నేర్పిన మహనీయుడు కేపీ రెడ్డయ్య అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యాదవ సంఘం పెద్దలు, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అండగా ఉంటుంది..ధైర్యంగా ఉండండి

## - మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు





**(వి న్యూస్ విజయవాడ):** జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామంలో ప్రతిపక్ష పార్టీకి చెందిన కొన్ని అసాంఘిక శక్తులు సర్పంచ్ పిల్లి రామారావు , ఎంపీటీసీ పిల్లి ప్రసాదు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి కొందరిపై దాడి చేసి గాయపర్చిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పార్టీ నాయకులతో గంగినేని గ్రామానికి విచ్చేసి సర్పంచ్ పిల్లి రామారావు, ఎంపీటీసీ పిల్లి ప్రసాదు ని పరామర్శించారు. వారికి పార్టీ అండగా ఉంటుందని..ధైర్యంగా ఉండాలని వారికి చెప్పారు. ఈ ఘటనపై చట్టప్రకారం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులకు సూచించారు. గ్రామంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి శాంతిభద్రతలను రక్షించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో నాకు టికెట్ ఇవ్వకపోవచ్చు : మంత్రి బాలినేని

**సింగరాయకొండ:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వకపోవచ్చని అన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

"ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వచ్చే ఎన్నికల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించే అవకాశం ఉంది. వచ్చే ఎన్నికల్లో నాకు టికెట్ రాకపోవచ్చు. నా భార్య సచీదేవికి టికెట్ ఇస్తారేమో? నీకు సీటు లేదు. నీ భార్యకు ఇస్తామని సీఎం జగన్ అంటే నేనైనా చేసేదేమీ లేదు. ఈసారి మహిళలే.. అని తేల్చి చెబితే నేనైనా పోటీ నుంచి వైదొలగాల్సిందే. నియోజకవర్గ స్థాయి నేతలు విభేదాలు పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలి. జిల్లాలోని కొండేపి వైకాపా సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు.. పార్టీ కార్యకర్తలు, నాయకులను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేదిక మీదుగా చెబుతున్నా.. పార్టీ గెలుపు కోసం అందరితో నడవాలి. 2019లో కొండేపి నియోజకవర్గంలో వైకాపా ఓటమిని చవిచూసింది. ఈ సారి మాత్రం ఎట్టిపరిస్థితుల్లో గెలిచి తీరాలి. వైకాపా జెండా ఎగురవేయాలి" అని బాలినేని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# శ్రీ వాసవి క్షేత్రములో ప్రత్యేక పూజలు

**(వి న్యూస్ పెడన):** ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు ప్రత్యేక పూజలు పద్దెనిమిది రకముల ద్రవ్యములతో మహాభిషేకం శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ వాసవి మహిళా మండలి వారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చరిత్ర, శ్రీ లలితా పారాయణ అత్యంత భక్తి శ్రద్ధలతో చదివారు ఈ సందర్భంగా పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు పెడన పట్టణ పరిసర ప్రాంత ఆర్యవైశ్యులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాత ను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కె టి మురళీకృష్ణ కార్యదర్శి జవాజి నాగు కార్యవర్గ సభ్యులు భోజనపల్లి శ్యాం ప్రసాద్ వేముల రమేష్ జల్లూరి సత్యనారాయణ సభ్యులు తమ్మన తాండవ కృష్ణ తుమ్మలపల్లి కేశవరావు జల్లూరి రమేష్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ కార్యదర్శి తమ్మన శ్రీవల్లి సభ్యులు కొల్లూరి పద్మ కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలు వేడెక్కాయ్

**- కుటుంబ పార్టీలతో పొత్తులు లేవు**

**- భీమవరంలో 24, న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు**

**- భీమవరం నుంచే ఎన్నికలకు శంఖారావం**

**- 5 గురు కేంద్రమంత్రులు రాక**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ న్నారాయణ, బిజెపి రాష్ట్ర నేతలు పాకాసత్యనారాయణ, భూపతిరాజు శ్రీనివాస వర్మ,**

**(వి న్యూస్ భీమవరం) :** రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయని, భీమవరం నుంచే ఎన్నికల శంఖారావం మోగనుందని, ఈనెల 24 తేదీ భీమవరంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయని బిజెపి అగ్రనేత లు ప్రకటించారు. బిజెపి కి భీమవరానికి వీడదీయలేని అనుబంధం ఉందని పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారయణ, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. నరసాపురం పార్లమెంట్ బిజెపి శాశ్వత నియోజకవర్గం గా మారుస్తామన్నారు. సోమవారం యూత్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశాలకు 5 గురు కేంద్రమంత్రులు రానున్నారని, భీమవరంలో మూడు పర్యాయాలు జరిగాయని, 4వ సారి జరుగుతున్నాయని అన్నారు. బిజెపికి పశ్చిమ గోదావరి జిల్లాతో ఎంతో అనుబంధం ఉందని, ప్రాంతీయ పార్టీలు బిజెప పై విషప్రచారం చేస్తున్నాయని, డబుల్ ఇంజన్ సర్కారు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక పెట్టిందని, కీలక పాత్ర పోషించనున్నామని తెలిపారు. కుటుంబ పార్టీలతో పొత్తులు లేవు కుటుంబ పార్టీలతో పొత్తులు లేవని, 2024లో అధికారాన్ని చేపట్టే దిశగా బిజెపి ముందుకు వెళుతుందని అన్నారు. భీమవరంలో జరిగే రాష్ట్రకార్యవర్గ సమావేశాల్లో బిజెపి కీలక పాత్ర పోషిస్తోందని, ఈ రాష్ట్రంలో 18 శాతం ఓటింగ్ సాధించిన పార్టీ బిజెపి అని, రాష్ట్ర రాజకీయాల్లో కీలక సమయం ఇదేనని అన్నరు. భీమవరం మున్సిపల్ ఎన్నికలు బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తుందని, జిల్లాలో నరసాపురం బిజెపి శాశ్వతంగా అసెంబ్లీ అని అన్నారు. సమావేశంలో కాయిత సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరిచర్ల వెంకట శ్రీనివాస్ రాజు (సుభాష్) తదితరులు పాల్గొన్నారు.

# మరకానిని పరామర్శించిన పెడన కృష్ణ ప్రసాద్

**(విన్యూస్ - మచిలీపట్నం):** మచిలీపట్నం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరకానిబ్రహ్మంనీ పెడన టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శించారు. ఈ మధ్య కాలు ఫ్రాక్చర్ అయిన సందర్భంగా అయన మరకాని బ్రహ్మం ఇంట్లో విశ్రాంతి పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాగిత కృష్ణ ప్రసాద్ మారకానిని పరామర్శించారు. ఆయనతో పటు వీవీఎస్ అధినేత ఈశ్వర్ సుహాస్, తదితరులు ఉన్నారు.



# పేదల సొంతింటి కల ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారు

**- మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని**

**(వి న్యూస్ - మచిలీపట్నం):** అర్హులైన పేదలందరి సొంతింటి కలను గొప్ప లక్ష్యం నిబద్ధతతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నెరవేరుస్తున్నారని మాజీ మంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళ ' నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు' కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీలో 2,5,6 డివిజన్లకు సంబంధించి లబ్ధిదారులతో నూతనంగా నిర్మిస్తున్న -ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పేర్నినాని సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇంట్లో నానా అగచాట్లు పడిన వారికి మాత్రమే స్థలం విలువ బాగా తెలుస్తుందని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవరైనా కాలం చేస్తే, వారి భౌతికకాయాన్ని అద్దె ఇంట్లోకి అనుమతించని దౌర్భాగ్యం ఉందన్నారు. గృహ యజమాని కట్టడలను అద్దె కొన్నవారు పడిన మానసిక వేదన మాటల్లో వర్ణించలేనిదని అది అనుభవించిన వారికి మాత్రమే అర్థమవుతుందన్నారు. వారి కనులకు సెంటు స్థలం ఎంతో గొప్పగా కనబడుతుందన్నారు. మచిలీపట్నం నియోజవర్గంలో పేదలందరికీ ప్రభుత్వం ఇళ్లు మెగా గ్రౌండింగ్ డ్రైవ్‌ను చేపట్టిందన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో కరగ్రహారంలో ఏ సెక్టార్ లో మొత్తం 757 ప్లాట్లలో సోమవారం 2,5,6 డివిజన్ల సచివాలయ పరిధిలో 105 మంది లబ్ధిదారులకు సంబంధించి ఇండ్లకు సామూహిక శంకుస్థాపనలు ఎంతో ఘనంగా జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో రూరల్ అర్బన్ తో కలిపి మొత్తం అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలైన 26 వేలమందికి ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఇచ్చిన ఆ మాట ప్రకారం మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 16 వేలమంది ప్రజలకు, మచిలీపట్నం మండలంలో 34 గ్రామ పంచాయతీ పరిధిలో 4,600 మంది గ్రామీణ ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి తిరిగి చెల్లించనవసరం లేని రూ.1.80 లక్షల ఆర్థిక సహాయం చేయడం సామాన్య విషయం కాదన్నారు. మచిలీపట్నంకు సమీపంగా ఈ లేఔట్లను ఏర్పరచడంలో ఒక మంచి ఉద్దేశం ఉందని, టౌన్ లో చిన్న ఉద్యోగాలు, ఉపాధి పనులు చేసుకునే వారికి సమీపంగా ఉండేలాగన కరగ్రహారంలో ఎకరం 39 లక్షలతో 319 ఎకరాలు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి నివేశన స్థలాలుగా రూపొందించడం జరిగిందన్నారు. అలాగే గిలకలదిండిలో వెయ్యి మంది నివేశన స్థలాల కోసం మరో 25 ఎకరాలు కొనుగోలు చేసి అదే ప్రాంతంలో వారికి ప్లాట్లను కేటాయించామన్నారు. బందరకోటలో నివసించే వారికి ఆ ప్రాంతంలోనే స్థలాలు కేటాయించామని, రైల్వే స్టేషన్ ప్రాంతంలో నివసించే వారికి అదే ప్రాంతంలో, ఉల్లింగి పాలెం, సర్కిల్ పేట, చింతగుంటపాలెం లోని ప్రజలకు వారికి సమీపంలోని ఇళ్ల స్థలాలు కేటాయించేయమన్నారు. శారదానగర్ లో నివసించే వారికి కాలే ఖాన్ పేటలో, దేశాయ పేటలో ప్రజలకు వారికి అత్యంత సమీపంలో నివేదన స్థలాలు చక్కని లేఔట్ ఏర్పరచి మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో 15,600 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. జగనన్న కాలనీల్లో ఒకే రకమైన నమూనాతో ప్రతి ఇంటిని 340 చదరపు అడుగుల పరిధిలో నిర్మించనుందన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు, ఒక సింటెక్స్ ట్యాంకును ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ కాలనీల్లో త్వరలో రహదారులు, నీటి కనెక్షన్లు విద్యుదీకరణ, డ్రైనేజీ వ్యవస్థ తదితర పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. వర్షాలు వచ్చేలోపు మిగిలిన లేఔట్ లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. కరగ్రహారం ఏ సెక్టార్ కు నవీన్ మిట్టల్ కాలనీ రోడ్డు నుంచి వచ్చే ఒక మార్గం, రాడారు సమీపంలోని విశ్వబ్రాహ్మణ కాలనీ నుంచి మరో 8 అడుగుల రోడ్డు కలసి 319 ఎకరాల లేఔట్ మధ్య నుంచి 80 అడుగుల రోడ్డు ఏ బ్లాక్ నుంచి చివరి వరకు కొనసాగుతుందన్నారు. లబ్ధిదారులు గృహ నిర్మాణంపై పూర్తి శ్రద్ధ వహించి పనులు వేగవంతంగా చేయించాలని ఎమ్మెల్యే పేర్ని నాని కోరారు. ఇల్లు మన అభిరుచికి తగిన విధంగా నిర్మించుకోవాలని, అవకాశం ఉంటే, బంధుమిత్రుల సహకారంతో మరికొంత డబ్బు సేకరించి మరికొన్ని అదనపు సదుపాయాలు ఏర్పాటుచేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం 20 టన్నుల ఇసుక లబ్దిదారునికి ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. ఇంకా అవసరమైన స్టీలు, సిమెంటు గోదాములలో సిద్ధంగా ఉందన్నారు. గృహాలు నిర్మించుకోవడానికి ట్యాంకర్లతో నీళ్లు మచిలీపట్నం నగరపాలక సంస్థ సరఫరా చేస్తుందన్నారు. లబ్ధిదారులు రెండు డ్రమ్ములు ఏర్పాటు చేసుకుంటే ట్యాంకర్ మీ స్థలం వద్దకు వచ్చి నీటిని నింపుతుందన్నారు. వాటిని ఏమాత్రం వృధా చేయక కేవలం గృహ నిర్మాణం కోసం వినియోగించుకోవచ్చన్నారు. ఈ సామూహిక శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, మచిలీపట్నం ఆర్డీవో ఐ కిషోర్, డిఆర్డిఏ పిడి, మెప్మా ఇన్చార్జి పిడి పిఎస్ఆర్ ప్రసాద్, తహశీల్దార్ సునీల్ బాబు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్ చంద్రయ్య, 2 వ డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ్ చందర్,5 వ డివిజన్ కార్పొరేటర్ వేముల గాంధీ, 6 వ డివిజన్ కార్పొరేటర్ పర్ణం సతీష్, పలువురు అధికారులు,50 డివిజన్లకు సంబంధించిన కార్పొరేటర్లు కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలకు ఇద్దరు విజ్ఞాన్స్ విద్యార్థులు

**( వి న్యూస్ చేబ్రోలు):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు విద్యార్థులు న్యూఢిల్లో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలను వీక్షించేందుకు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్సలర్ కార్యాలయం సోమవారం తెలియజేసింది. దేశంలోని అన్ని యూనివర్సిటీల్లో మంచి ప్రతిభ చూపిన 50 మంది విద్యార్థులకు దేశ ప్రధానమంత్రితో కలిసి రిపబ్లిక్ డే వేడుకలను కర్తవ్యపత్‌లోని ప్రధానమంత్రి బాక్స్ నుంచి చూసే అవకాశం ఉంటుంది. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కేవలం విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారని పేర్కొంది. ఎంపికైన విద్యార్థులలో కేశవ్ కుమార్ రాయ్ (బీటెక్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ 9.87 సీజీపీఏతో గోల్డ్ మెడల్), మహ్మద్ షమా పర్వీన్ (ఎంటెక్‌లోని అన్ని బ్రాంచ్‌లలో కెల్లా ఉత్తమ సీజీపీఏతో గోల్డ్ మెడల్) ఉన్నారని తెలియజేసింది. రిపబ్లిక్ డే వేడుకలను వీక్షించేందుకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి

**(వి న్యూస్ ఏలూరు):** కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం ఆటపాక ప్రభుత్వ హైస్కూల్ లో కైకలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు యమ్.డి.జానీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటి లింగం బాబు (కె.కె.బాబు), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, రాష్ట్ర టిడిపి బి.సి నాయకులు గజ్జెల గణేష్, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు పడమట వాసు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక రుగ్మత తొలగింపునకై ""వి న్యూస్" "కృషి అభినందనీయం :: మెండా.... బుర్ల ..

**(వి న్యూస్, మండవల్లి ) :** స్థానిక మండల పరిధిలోని మండల కేంద్రం మండవల్లి , అప్పాపురం గ్రామాల సర్పంచులు.. మెండా ఝాన్సీ , బుర్ల భోగేశ్వరరావు లు వారి వారి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద "వి న్యూస్ 2023 క్యాలెండర్" ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవ సమాజ అభివృద్ధికి పునాదులు వార్తాపత్రికలుగా అభివర్ణించడం జరిగింది. ఈ సందర్భంగా "వి న్యూస్" దినపత్రిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకున్న పత్రిక" వి న్యూస్" అని నొక్కి వక్కాణించడం జరిగింది. తనదైన శైలిలో ప్రత్యేక కథనాలను పాఠకులకు అందిస్తూ, ప్రజలను చైతన్య పరిచే సరళమైన దినపత్రిక ' వి న్యూస్' అని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు మెండా సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , గ్రామ పెద్దలు మరియు స్థానిక 'వి న్యూస్' దినపత్రిక ప్రతినిధి ఎన్. వి. ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.







# ఆటోనగర్ కు మోక్షం ఎప్పుడు

**(వి న్యూస్ మాచర్ల):** మాచర్ల పట్టణంలో ని ఆటో మొబైల్ వర్కర్లకు నిర్దేశించిన ఆటోనగర్ ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ మాచర్ల పట్టణ శాఖ డిమాండ్ చేసింది. పెరిగిన పట్టణ జనాభా మరియు రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆటో మొబైల్ వర్కర్ల కొరకు నిర్దేశించిన స్తలాలను వారికి కేటాయించటం ద్వారా ట్రాఫిక్ రద్దీని క్రమబద్దీకరణ చేయవచ్చని, పేద ఆటో మొబైల్ వర్కర్స్ షాపుల అద్దెలు చెల్లించలేక రోడ్లును ఆక్రమణలకు పాల్పడటం ద్వారా నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలేతున్నయని తెలిపారు. రైలు వచ్చే పోయే సమయంలో గేటు వేసినప్పుడు జరిగే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నది. దీనిపై పోలీస్ వారు తీసుకునే చర్యలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కారించెందుకు కృషి చేయాలని కోరారు.



Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279